# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 106 గుంటూరు, శుక్రవారం 26- 12 - 2025 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## అమరావతి నిర్మాణంలో

# మరో కీలక ఘట్టం

**అమరావతి, డిసెంబర్ 25 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాజధాని అమరావతి నిర్మాణంలో మరో కీలక ఘట్టం మొదలైంది. న్యాయ వ్యవస్థకు ప్రతీకగా నిలిచే హైకోర్టు భవన నిర్మాణానికి తొలి అడుగు పడింది. అమరావతి రాజధానిలో హైకోర్టు భవనానికి సంబంధించి రాఫ్ట్ ఫౌండేషన్ పనులను మంగళవారం రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ ప్రారంభించారు. ప్రత్యేక పూజల అనంతరం నిర్మాణ సంస్థ ప్రతినిధులతో కలిసి భూమిపూజ చేసి పనులను లాంఛనంగా ప్రారంభించారు.రాజధాని నిర్మాణం తిరిగి గాడిలో పడుతున్న నేపథ్యంలో హైకోర్టు పనుల ప్రారంభం అమరావతికి మరో మైలురాయిగా మారింది. గతంలో అర్ధాంతరంగా నిలిచిపోయిన నిర్మాణ ప్రక్రియ తిరిగి ప్రారంభం అయింది. పరిపాలనా, న్యాయ వ్యవస్థలన్నీ ఒకేచోట ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తుండగా, హైకోర్టు భవనం ఆ దిశగా కీలక పాత్ర పోషించనుంది.

హైకోర్టు భవనాన్ని అంతస్తుల్లో ఐకానిక్ నిర్మాణంగా చేపడుతున్నట్లు పురపాలక శాఖా మంత్రి నారాయణ తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత ఆర్కిటెక్చర్ సంస్థ నార్మన్ ఫోస్టర్స్ అండ్ పార్టనర్స్ రూపొందించిన డిజైన్ ఆధారంగా ఈ నిర్మాణం సాగుతుందని చెప్పారు. న్యాయ వ్యవస్థ గౌరవం, భవిష్యత్తు అవసరాలు రెండింటినీ దృష్టిలో పెట్టుకుని డిజైన్ రూపొందించారని వెల్లడించారు.

ఐకానిక్ భవనాల దిశగా అమరావతి

అమరావతిలో మొత్తం ఏడు భవనాలను ఐకానిక్ భవనాలుగా నిర్మిస్తున్నామని మంత్రి నారాయణ తెలిపారు. శాసనసభ, సచివాలయం, హైకోర్టు వంటి కీలక భవనాలు ప్రత్యేక ఆకృతితో, ఆధునిక సదుపాయాలతో నిర్మితమవుతాయని నారాయణ తెలిపారు. హైకోర్టు భవనం ఈ శ్రేణిలో ప్రత్యేకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. హైకోర్టు భవనం నిర్మాణం పూర్తయితే అమరావతి రాజధాని రూపురేఖలు మరింత స్పష్టంగా కనిపిస్తాయని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటివరకు

2 లో






### కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం..

## 17 మంది మృతి

**ఇంటర్నెట్ డెస్క్:** కర్ణాటకలో పండగపూట తీవ్ర విషాదం చోటు చేసుకుంది. తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో బెంగుళూరు నుంచి గోకర్ణకు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును లారీ ఢీకొట్టడంతో బస్సులో మంటలు చెలరేగాయి. క్షణాల్లో బస్సు పూర్తిగా కాలిపో వడంతో అందులోని 17 మంది సజీవదహనం అయినట్లు సమాచారం. హిరి యుర్ సమీపంలో ఈ ఘటన జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో సుమార్ 32 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. వాహనదారులిచ్చిన సమాచారంతో పోలీసులు, రెస్క్యూ టీమ్ ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను దగ్గరలోని ఆస్పత్రికి తరలిస్తున్నారు. క్రిస్మస్ పండగ పూట ఈ విషాదం చోటు చేసుకోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీటి పర్యంతం అవుతున్నారు.



## ఢిల్లీ వాయు నాణ్యతలో మెరుగుదల..

### ఊపిరి పీల్చుకున్న జనం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 25 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** గత కొన్ని రోజులుగా తీవ్రమైన వాయు కాలుష్యంతో అల్లాడిన ఢిల్లీలో ఇవాళ (డిసెంబర్ 25, 2025) ఉదయం వాయు నాణ్యతలో గణనీయమైన మెరుగుదల కనిపించింది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు డేటా ప్రకారం, ఉదయం 8 గంటల సమయంలో నగర ఓవరాల్ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 221గా నమోదైంది. ఇది 'పూర్' కేటగిరీలో పడుతుంది. నిన్న (డిసెంబర్ 24) 300కు పైగా ఉండగా, బుధవారం రాత్రి నుంచి బలమైన గాలులు, అనుకూల వాతావరణ పరిస్థితుల కారణంగా లో గణనీయ తగ్గుదల

2 లో

# అరుదైన ఘనత..



**గుంటూరు జిల్లా, డిసెంబర్ 25 క్రైమ్ కౌంటర్ న్యూస్):** పద్మశ్రీ ఎన్టీఆర్ కల్చరల్ అసోసియేషన్ గుంటూరు జిల్లాలో అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటిన దివంగత నటసార్వభౌముడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి నిరంతరంగా 25 ఏళ్లుగా ప్రతి గురువారం నివాళులు అర్పిస్తూ తన ప్రత్యేకతను చాటుకుంది ఈ అసోసియేషన్. గుంటూరు నగరంలోని బస్టాండ్ సెంటర్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద ప్రతి గురువారం ఉదయం 8:30 గంటలకు నివాళి కార్యక్రమాన్ని నిర్వహించడం ఈ అసోసియేషన్ ఆనవాయితీగా కొనసాగిస్తోంది. ఈ క్రమంలో ఈరోజుతో ఆ కార్యక్రమానికి 25 ఏళ్లు పూర్తి కావడంతో... రజతోత్సవ వేడుకలను అభిమానులు అంగరంగ వైభవంగా నిర్వహించారు.

**ఎన్టీఆర్‌కు చిరునామాగా..**

ఎన్టీఆర్ అంటే నటన, రాజకీయాలు మాత్రమే కాదని..

2 లో

## కర్ణాటక బస్సు ప్రమాదం..


### తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఏపీ మంత్రులు






**అమరావతి, డిసెంబర్ 25 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కర్ణాటకలో ఇవాళ(గురువారం) ఘోర బస్సు ప్రమాదం జరిగింది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును లారీ ఢీకొన్నడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో మంటలు ఒక్కసారిగా చెలరేగడంతో

2 లో




### ఒడిశా ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు

## మావోయిస్టుల మృతి

దేశంలో మావోయిస్టు కార్యకలాపాలపై కేంద్ర ప్రభుత్వం మరింత దూకుడు పెంచింది. ఒడిశాలోని కంధమాల్ జిల్లా గుమ్మా అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఘటనపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందిస్తూ ఇది నక్సలిజం అంతానికి మరో కీలక అడుగు అని వ్యాఖ్యానించారు. 2026 నాటికి దేశం మొత్తాన్ని నక్సలిజం నుంచి పూర్తిగా విముక్తం చేస్తామని తెలిపారు. ఒడిశాను మావోయిస్టు రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యమని చెప్పారు. భద్రతా బలగాల

2 లో


## రాష్ట్రీయ ప్రేరణా స్థల్‌ను ఆవిష్కరించిన ప్రధాని మోదీ..

**డిసెంబర్ 25 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వాజ్‌పేయి 101 జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్నోలో రాష్ట్రీయ ప్రేరణా స్థల్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ హాజరయ్యారు. ప్రేరణా స్థల్‌లో 65 అడుగుల వాజ్‌పేయి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. భారతమాత విగ్రహానికి నివాళి అర్పించారు. రూ.230 కోట్లతో రాష్ట్రీయ ప్రేరణా స్థల్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. ప్రేరణా స్థల్‌లో జరిగిన సభకు లక్షలాదిమంది హాజరయ్యారు. వాజ్‌పేయి విగ్రహంతో పాటు దీన్‌దయాళ్

2 లో



## పీపీపీ విధానానిక కేంద్రం పచ్చజెండా



**డిసెంబర్ 25 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ వైద్యరంగంలో సమూల మార్పులు తీసుకువచ్చేందుకు పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ విధానం ఎంతగానో దోహదపడుతుందని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి. నడ్డా ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విధానం ద్వారా రాష్ట్రంలో వైద్య

2 లో

## ఒడిశా ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టుల మృతి
## నక్సలిజం అంతానికి మరో కీలక అడుగు అన్న అమిత్ షా

ఆపరేషన్లు మరింత తీవ్రతరం అవుతాయని స్పష్టం చేశారు. ఈ ఉదయం కంధమాల్ జిల్లాలోని గుమ్మా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న నమ్మకమైన సమాచారం భద్రతా బలగాలకు అందింది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు, ప్రత్యేక బలగాలు ఆ ప్రాంతంలో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ సమయంలో మావోయిస్టులు కాల్పులకు దిగడంతో రెండు వర్గాల మధ్య భీకర ఎదురుకాల్పులు జరిగాయి. కొంతసేపు కొనసాగిన కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు అక్కడికక్కడే మృతి చెందారు. ఎన్‌కౌంటర్ అనంతరం ఆ ప్రాంతం నుంచి భారీగా ఆయుధాలు, బుల్లెట్లు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో హతమైన వారిలో మావోయిస్టు ఉద్యమంలో అత్యంత కీలక నేతగా గుర్తింపు పొందిన పాక హనుమంతు అలియాస్ గణేశ్ కూడా ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వం, ఒడిశా ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాయి. గణేశ్ స్వస్థలం తెలంగాణలోని నల్గొండ జిల్లా చండూర్. ఆయనపై రూ.1.10 కోట్ల రివార్డు ఉంది. దాదాపు 40 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో కొనసాగుతూ, వివిధ కీలక హోదాల్లో పనిచేశారు. మావోయిస్టు సంస్థాగత విస్తరణలో గణేశ్ కీలక పాత్ర పోషించారని భద్రతా వర్గాలు చెబుతున్నాయి.

## ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంలో మరో కీలక ఘట్టం

ప్లానింగ్ స్థాయిలో ఉన్న రాజధాని నిర్మాణం ఇప్పుడు కాంక్రీట్ దశలోకి అడుగుపెడుతోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**21 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం:**

హైకోర్టు భవనం మొత్తం 21 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించనున్నారు. ఇందులో 52 కోర్టు హాళ్లు ఏర్పాటు చేయనున్నారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు, సిబ్బంది అవసరాలకు అనుగుణంగా విస్తృత స్థలాన్ని కేటాయించారు. కోర్టు హాళ్ల పంపిణీ కూడా స్పష్టంగా రూపొందించారు. 2వ, 4వ, 6వ అంతస్తుల్లో కోర్టు హాళ్లు ఏర్పాటు చేయనున్నారు. 8వ అంతస్తులో ప్రధాన న్యాయమూర్తి కోర్టు ఉండేలా ప్రణాళిక రూపొందించారు. దీంతో న్యాయ ప్రక్రియలు సులభంగా, వ్యవస్థబద్ధంగా సాగేందుకు అవకాశం ఉంటుంది.

**భారీ స్థాయిలో స్టీల్ వినియోగం:**

ఈ ఐకానిక్ భవనం నిర్మాణానికి సుమారు 45 వేల టన్నుల స్టీల్ వినియోగించనున్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు. భవనం భద్రత, దీర్ఘకాలిక స్థిరత్వాన్ని దృష్టిలో పెట్టుకుని అత్యుత్తమ నాణ్యత గల నిర్మాణ సామగ్రిని ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. రాఫ్ట్ ఫౌండేషన్ పనులు పూర్తయిన తర్వాత దశలవారీగా సూపర్ స్ట్రక్చర్ పనులు ప్రారంభిస్తారని అధికారులు తెలిపారు. నిర్మాణం మొత్తం శాస్త్రీయంగా, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సాగుతుందని స్పష్టం చేశారు.

**2027 డిసెంబర్ లక్ష్యం గా..**

హైకోర్టు భవన నిర్మాణాన్ని 2027 చివరి నాటికి పూర్తిచేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. పనుల్లో ఎలాంటి ఆలస్యం లేకుండా నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని అధికారులకు మంత్రి నారాయణ ఆదేశించారు. రాజధాని అమరావతి అభివృద్ధి పనులన్నీ ఒకే టైమ్‌లైన్‌లో ముందుకు తీసుకెళ్లాలని ప్రభుత్వం భావిస్తోంది. హైకోర్టు భవనం పూర్తి కావడం వల్ల న్యాయవ్యవస్థకు శాశ్వత ప్రాతిపదిక ఏర్పడుతుందని, రాజధాని వ్యవస్థాపనకు బలం చేకూరుతుందని అధికార వర్గాలు చెబుతున్నాయి.

**న్యాయ వ్యవస్థకు శాశ్వత చిరునామా:**

అమరావతిలో హైకోర్టు భవనం నిర్మాణం పూర్తయితే, రాష్ట్ర న్యాయ వ్యవస్థకు శాశ్వత చిరునామా లభించనుంది. ప్రస్తుతం ఉన్న తాత్కాలిక ఏర్పాట్లకు ఇది ముగింపు పలుకుతుంది. న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయవాదుల సహాయకులు, ప్రజలకు అన్ని సౌకర్యాలు ఒకేచోట లభించేలా ఈ భవనం రూపకల్పన చేశారు.

## కర్ణాటక బస్సు ప్రమాదం.. తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఏపీ మంత్రులు

17 మంది సజీవదహనమయ్యారు. ఈ ఘటనలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, లారీ పూర్తిగా దగ్ధమయ్యాయి. ట్రావెల్స్ బస్సు బెంగళూరు నుంచి శివమొగ్గ వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులు సత్యకుమార్ యాదవ్, అచ్చెన్నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. కర్ణాటక రాష్ట్ర సరిహద్దులో ఇవాళ జరిగన ఘోర రోడ్డు ప్రమాదంపై ఏపీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సులో మంటలు చెలరేగి 17 మంది సజీవ దహనంపై విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు అవసరమైన సహాయం అందించేందుకు సరిహద్దు ఆస్పత్రుల సిబ్బంది సిద్ధంగా ఉండాలని అనంతపురం జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం సహాయం అందించాలని మంత్రి సత్యకుమార్ సూచించారు. కర్ణాటకలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో 17 మంది సజీవదహనం కావడం బాధాకరమని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు మంత్రి అచ్చెన్నాయుడు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ ఘటనపై అధికారులు వేగంగా సహాయక చర్యలు చేపట్టాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. కర్ణాటకలోని చిత్రదుర్గ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబానికి రూ.2 లక్షలు, గాయపడ్డ వారికి రూ.50,000లు ప్రకటించారు. ఈ మొత్తాన్ని ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుండి అందజేయనున్నారు. మృతదేహాలను గుర్తించడానికి డీఎన్ఏ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ విషాద ఘటనపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందిస్తూ.. బాధితులకు అవసరమైన అన్ని వైద్య సహాయాలు అందించాలని అధికారులను ఆదేశించారు.

## పీపీపీ విధానానికి కేంద్రం పచ్చజెండా

సేవలు మరింత చేరువ కావడమే కాకుండా, సామాన్యులకు నాణ్యమైన చికిత్స అందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు రాసిన లేఖలో పీపీపీ ప్రాజెక్టుల వల్ల కలిగే ప్రయోజనాలను నడ్డా వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా అడుగులు వేయడం వల్ల ఆరోగ్య రంగంలో మౌలిక సదుపాయాలు భారీగా మెరుగుపడతాయని ఆయన సూచించారు. ఈ ప్రాజెక్టుల అమలుకు సంబంధించి ఆర్థిక సహాయం విషయంలో కేంద్రం కీలక హామీ ఇచ్చింది. పైలెట్ ప్రాజెక్టుల స్థాపన వ్యయంలో 80 శాతం వరకు నిధులను కేంద్రమే భరిస్తుందని, అలాగే ఐదేళ్లపాటు నిర్వహణ వ్యయంలో 50 శాతం నిధులను వయబిలిటీ గ్యాప్ ఫండ్ కింద అందజేస్తామని మంత్రి స్పష్టం చేశారు. మొత్తంగా చూసుకుంటే ప్రాజెక్ట్ వ్యయంలో దాదాపు 40 శాతం వరకు కేంద్రం నుంచి ఆర్థిక సహాయం లభిస్తుందని ఆయన వివరించారు. ఈ భారీ ఆర్థిక వెన్నుదన్నుతో రాష్ట్రంపై ఆర్థిక భారం తగ్గుతుందని, కొత్త ఆసుపత్రుల నిర్మాణం వేగవంతం అవుతుందని కేంద్రం భావిస్తోంది. పీపీపీ విధానం కేవలం నిధుల సమీకరణకే పరిమితం కాకుండా, సేవల నాణ్యతను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందని కేంద్ర మంత్రి తన లేఖలో పేర్కొన్నారు. ప్రైవేట్ భాగస్వామ్యం వల్ల అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వస్తుందని, దీనివల్ల రోగులకు మెరుగైన పరీక్షలు మరియు చికిత్సలు అందుతాయని వివరించారు. ఈ ప్రక్రియలో పారదర్శకత పెరగడమే కాకుండా, ప్రభుత్వ ఆసుపత్రులలో జవాబుదారీతనం కూడా పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన వైద్య సేవలు అందించడమే ఈ విధానం యొక్క ప్రధాన లక్ష్యమని నడ్డా ఉద్ఘాటించారు. రాష్ట్రంలో ఈ ప్రాజెక్టులను పర్యవేక్షించడానికి మరియు సమన్వయం చేయడానికి తక్షణమే ఒక ప్రత్యేక పీపీపీ సెల్‌ను ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి సూచించారు. ఈ సెల్ ద్వారా ప్రాజెక్టుల రూపకల్పన, అమలు మరియు పర్యవేక్షణ వేగంగా జరుగుతాయని, తద్వారా నిర్ణీత కాలవ్యవధిలో లక్ష్యాలను చేరుకోవచ్చని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఆంధ్రప్రదేశ్ వైద్యరంగంలో దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆయన ఆకాంక్షించారు. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు కేంద్రం పూర్తి మద్దతు ఉంటుందని నడ్డా హామీ ఇచ్చారు.

# అరుదైన ఘనత..

తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీక అని ఆయన అభిమానులు చెబుతున్నారు. అటువంటి మహానుభావుడికి గుంటూరులో ప్రతి వారం నిరంతరంగా నివాళులు అర్పించడం రాష్ట్రంలోనే అరుదైన అంశంగా అభిమానులు పేర్కొంటున్నారు. పరిస్థితులు ఎలా ఉన్నా ఒక్క గురువారం కూడా మిస్ కాకుండా ఈ కార్యక్రమం కొనసాగించామని తెలిపారు.

**వైభవంగా రజతోత్సవ వేడుకలు..**

25 ఏళ్ల సంబరాల సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి ప్రత్యేక పుష్పాలంకరణ నిర్వహించారు. అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళి అర్పించారు. ఎన్టీఆర్ జీవిత చరిత్ర, సినీ ప్రస్థానం, రాజకీయ సేవలను అభిమానులు ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఆయన తెలుగు జాతికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఎన్టీఆర్ అభిమానులు మాట్లాడుతూ.. 'ఎన్టీఆర్ మా గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు. ఆయన ఆశయాలను తరతరాలకు తెలియజేయడమే మా లక్ష్యం. రాబోయే రోజుల్లో కూడా ఇదే విధంగా ప్రతి గురువారం ఎన్టీఆర్‌కు నివాళులు అర్పిస్తాం' అని అభిమానులు వ్యాఖ్యానించారు.

## రాష్ట్రీయ ప్రేరణా స్థల్‌ను ఆవిష్కరించిన ప్రధాని మోదీ..

ఉపాధ్యాయా, శ్యామాప్రసాద్ ముఖర్జీల 65 అడుగుల విగ్రహాలను ఆవిష్కరించారు. ప్రేరణా స్థల్‌లో మ్యూజియాన్ని కూడా ప్రారంభించారు. బీజేపీ చరిత్రకు సంబంధించిన కీలక ఘట్టాలను మ్యూజియంలో పొందుపర్చారు.

జమ్ముకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేసి.. శ్యామా ప్రసాద్ ముఖర్జీ స్వప్నాన్ని సాకారం చేశాం..

జమ్ముకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేసి శ్యామా ప్రసాద్ ముఖర్జీ స్వప్నాన్ని సాకారం చేశామన్నారు మోదీ. జమ్ముకశ్మీర్‌లో భారత రాజ్యాంగాన్ని అమలు చేశామన్నారు. కోట్లాదిమందిని పేదరికం నుంచి విముక్తి చేశామని మోదీ ఈ సందర్భంగా పేర్కొన్నారు.. యూపీలో డిఫెన్స్ కారిడార్ ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు చిట్టచివరి వ్యక్తి వరకు అందేలా చూస్తున్నామన్నారు మోదీ. డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ దేశంలో రెండు రాజ్యాంగాలను వ్యతిరేకించారని.. ఆర్టికల్ 370ని రద్దు చేసే అవకాశం బీజేపీకి రావడం ఆనందంగా ఉందన్నారు.


కాంగ్రెస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు మోదీ. గతంలో ఒకే కుటుంబం పేరుతో పథకాలు అమలు చేశారన్నారు. తాము మాత్రం మహనీయులను గౌరవిస్తున్నామని ప్రధాని మోదీ పేర్కొన్నారు.


## ఢిల్లీ వాయు నాణ్యతలో మెరుగుదల.. ఊపిరి పీల్చుకున్న జనం

ఏర్పడింది. ఫలితంగా, జాతీయ రాజధాని ప్రాంతం లో గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ స్టేజ్ నిబంధనలను కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ రద్దు చేసింది. అయితే, నగరంలోని కొన్ని ప్రాంతాల్లో (ఆనంద్ విహార్, బవానా వంటివి) ఇంకా సన్నని స్మాగ్ పొర కనిపిస్తోంది. ఇతర ప్రాంతాలు (అయా నగర్, నజఫ్‌గఢ్) 'మోడరేట్' కేటగిరీలో ఉన్నాయి. భవిష్యత్తు అంచనాల ప్రకారం, గాలుల వేగం తగ్గడంతో మళ్లీ పెరిగే అవకాశం ఉందని తెలిపాయి. అయినప్పటికీ, ప్రస్తుత మెరుగుదల ఢిల్లీవాసులకు ఊరటనిచ్చింది.

## క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, ఐక్యతకు ప్రతీక::

### "రాక్" సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శిఖా శాంసన్





**క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరావు** క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, ఐక్యతకు ప్రతీక అని లోక రక్షకుడైన ఏసుక్రీస్తు జన్మించిన పవిత్ర దినమని రాక్ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు శిఖా శాంసన్ అన్నారు క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఆయన పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలోని నిరాశ్రయులకు, దివ్యాంగులకు గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు . లోకానికి శాంతిని, ప్రేమను, కరుణను పంచడమే క్రీస్తు బోధనలు సారాంశమని ఆయన గుర్తు చేశారు. అన్ని మతాల పండుగలను సమానంగా గౌరవిస్తూ ఐక్యత ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాక్ సేవా సంస్థ కార్యకర్తలు సాల్మన్, రమేష్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు

# పంచాయతీ సమరానికి ముందే మహా విజయవాడ



### గ్రేటర్ ప్రక్రియకు అంగీకరించిన సీఎం చంద్రబాబు
### ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌కు సూచనలు
### గ్రేటర్ సమావేశానికి ఏర్పాట్లు చేయాలని దిశానిర్దేశం

**క్రైమ్ కౌంటర్ న్యూస్,** విజయవాడ నగర విస్తీర్ణం ప్రస్తుతం కేవలం 61.88 చదరపు కిలోమీటర్లు. దీనిని పది రెట్లు అంటే.. 661.79 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించేందుకు వీలుగా గ్రేటర్ విజయవాడ ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. గన్నవరం, పెనమలూరు, మైలవరం నియోజకవర్గాల పరిధిలోని 8 మండలాల్లో 599.91 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణాన్ని విజయవాడలో విలీనం చేయనున్నారు. విలీన ప్రతిపాదిత ప్రాంతాల విస్తీర్ణం ఇలా.. కృష్ణాజిల్లాలోని గన్నవరం మండలం పరిధిలో ఉన్న 19 గ్రామాల్లో 157.08 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణాన్ని గ్రేటర్ విజయవాడలో విలీనానికి ప్రతిపాదించారు. ఉంగుటూరు మండలంలోని రెండు మండలాల్లో 26.88 చదరపు కిలోమీటర్లు, విజయవాడ రూరల్ మండలంలోని 10 గ్రామాల్లో 122.56 చదరపు కిలోమీటర్లు, కంకిపాడు మండలంలోని 11 గ్రామాల పరిధిలో 65.7 చదరపు కిలోమీటర్లు, పెనమలూరు మండలంలోని 64 చదరపు కిలోమీటర్లు ప్రతిపాదించారు. మొత్తంగా 436.02 చదరపు కిలోమీటర్ల మేర విలీనానికి ప్రతిపాదించారు. ఎన్టీఆర్ జిల్లాలోని జి.కొండూరు మండలంలో రెండు గ్రామాల్లో 23.72 చదరపు కిలోమీటర్లు, ఇబ్రహీంపట్నం మండలంలోని 13 గ్రామాల్లో 77.66 చదరపు కిలోమీటర్లు, విజయవాడ రూరల్ మండలంలోని ఎనిమిది గ్రామాల్లో 62.51 చదరపు కిలోమీటర్లు కలిపి మొత్తంగా 163.89 చదరపు కిలోమీటర్లు విలీనానికి ప్రతిపాదించారు.

గ్రేటర్‌లోకి 1,42,916 కుటుంబాలుగ్రేటర్ విజయవాడ పరిధిలోకి ఉమ్మడి కృష్ణాజిల్లాలోని 1,42,916 కుటుంబాలను తీసుకురావాలని నిర్ణయించారు. ప్రస్తుతం విజయవాడ నగరంలో 2,79,556 కుటుంబాలు ఉన్నాయి. విలీనం అనంతరం గ్రేటర్ పరిధిలో 4,22,472 కుటుంబాలు ఉంటాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం విజయవాడలో 10,34,358 మంది నివసిస్తుండగా, విలీన గ్రామాల్లో 5,54,370 మంది ఉన్నారు. మొత్తం కలిపి 15,88,728 మంది జనాభా కానున్నారు. వీరిలో 7,99,604 మంది పురుషులు, 7,89,124 మంది మహిళలు. ప్రస్తుత జనాభా ప్రకారం చూస్తే.. గ్రేటర్ విజయవాడ జనాభా 20 లక్షలు దాటిపోతుంది.

పాత, కొత్త ప్రతిపాదిత గ్రామాలివే..ఎన్టీఆర్ జిల్లాలోని మైలవరం నియోజకవర్గంలో మొత్తం 23 గ్రామాలను గ్రేటర్‌లో ప్రతిపాదించారు. వీటిలో ఇబ్రహీంపట్నం మండల పరిధిలో గతంలో ఈలప్రోలు, గూడూరుపాడు, గుంటుపల్లి, ఇబ్రహీంపట్నం, కొండపల్లి, మల్కాపురం, తుమ్మలపాలెం గ్రామాలు ఉండగా, కొత్తగా కేతనకొండ, మూలపాడు, నవీపోతవరం, త్రిలోచనాపురం, జమీమాచవరం గ్రామాలను ప్రతిపాదించారు. జి.కొండూరు మండలంలో గతంలో ఎలాంటి గ్రామాలు లేవు. ఈసారి మాత్రం కడియం పోతవరం, కవులూరును ప్రతిపాదించారు. కృష్ణాజిల్లాలోని పెనమలూరు నియోజకవర్గంలో మొత్తం 19 గ్రామాలను ప్రతిపాదించారు. కంకిపాడు మండల పరిధిలో ఈడుపుగల్లు, గోసాల, కంకిపాడు, పునాదిపాడు, ఉప్పులూరు, వేల్పూరు గ్రామాలను గతంలోనే ప్రతిపాదించగా, కొత్తగా దావులూరు, గొడవర్రు, కోలవెన్ను, కొణతనపాడు, ప్రొద్దుటూరు గ్రామాలను చేర్చారు. పెనమలూరు మండల పరిధిలోని యనమలకుదురు, గంగూరు, కానూరు, పెదపులిపాక, పెనమలూరు, పోరంకి, తాడిగడప గ్రామాలను గతంలోనే ప్రతిపాదించగా, కొత్తగా వణుకూరును చేర్చారు. గన్నవరం నియోజకవర్గంలో అత్యధికంగా 31 గ్రామాలను విలీనం చేయనున్నారు. గన్నవరం మండల పరిధిలో గతంలో అజ్జంపూడి, అల్లాపురం, బీబీ గూడెం, బుద్ధవరం, చిన్న అవుటపల్లి, గన్నవరం, జక్కులనెక్కలం, కేసరపల్లి, పురుషోత్తపట్నం, రామచంద్రాపురం, వెంకట నరసింహాపురం, సావారిగూడెం గ్రామాలను ప్రతిపాదించగా, కొత్తగా బూతుమిల్లిపాడు, సూరంపల్లి, తెంపల్లి, వెదురుపావులూరు, కొండపావులూరు, వీరపనేనిగూడెం, వెంకటనరసింహాపురం (పీ) గ్రామాలను కూడా చేర్చారు. ఉంగుటూరు మండలంలో గతంలో ఎలాంటి గ్రామాలను ప్రతిపాదించ లేదు.

# ప్రేమ మరియు కరుణకు ప్రతిరూపం: క్రిస్మస్..

## పెదకూరపాడు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు గుంజా గంగారావు



**(క్రైమ్ కౌంటర్ )(నాయక్) (బెల్లంకొండ)**క్రిస్మస్ పండుగ అనేది కేవలం సంబరం మాత్రమే కాదని, అది లోక రక్షకుడైన యేసుక్రీస్తు జన్మించిన పవిత్ర దినమని పెదకూరపాడు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు గుంజా గంగారావు పేర్కొన్నారు.

లోకానికి శాంతిని, ప్రేమను, కరుణను పంచడమే క్రీస్తు బోధనల సారాంశమని ఆయన గుర్తు చేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఒకరినొకరు గౌరవించుకుంటూ, ఐకమత్యంతో మెలిగినప్పుడే నిజమైన క్రిస్మస్ సార్థకమవుతుందని అభిప్రాయపడ్డారు.

పెదకూరపాడు నియోజకవర్గ అభివృద్ధిపై ఆకాంక్ష..

నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని గంగారావు ఆకాంక్షించారు. ముఖ్యంగా పెదకూరపాడు నియోజకవర్గంలో ఉన్న క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్న ఈ వేడుకలు, వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలని కోరుకున్నారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ పేద ప్రజల పక్షాన ఉంటుందని, క్రీస్తు చూపిన సేవా మార్గంలో నడుస్తూ నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడానికి తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని ఆయన పునరుద్ఘాటించారు.

సేవా కార్యక్రమాల పిలుపు..

పండుగ అంటే కేవలం విందులు, వినోదాలే కాకుండా, ఆపదలో ఉన్న వారికి సాయం చేయడం కూడా అని ఆయన తెలిపారు. ఈ పవిత్ర దినాన నిరుపేదలకు సాయం అందించి, వారి ముఖాల్లో చిరునవ్వు చూడాలని తెలుగుదేశం కార్యకర్తలకు, యువతకు పిలుపునిచ్చారు."దేవుని దీవెనలు పెదకూరపాడు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ఈ క్రిస్మస్ ప్రతి ఇంటిలో సంతోషాన్ని నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అంటూ గుంజ గంగారావు తన సందేశాన్ని ముగించారు.

## రహెబోతు ప్రార్థన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు!



**కొరిశపాడు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** మెదరమెట్ల లోని రహెబోతు ప్రార్ధన మందిరం నందు గురువారం క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. సహోదరి, సహోదరులు పాటలతో ప్రభు క్రీస్తుని స్తుతించారు. పాపులను రక్షించుటకు క్రీస్తు యేసు లోకమునకు వచ్చినట్లు దైవజనులు పాస్టర్ ఆశీర్వాదం తెలియజేశారు. ప్రజలందరూ క్రీస్తును సొంత రక్షకుడిగా స్వతంత్రించుకోవాలని సూచించారు. దేవుడు ఆత్మ కనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను, సత్యముతోను ఆరాధించాలని పాస్టర్ ఆశీర్వాదం తెలిపారు. ఆయన యందు విశ్వాసముంచిన ఎడల క్రీస్తు అద్భుత కార్యములు చేయగలవాడని చెప్పారు.

# మేడి మాకులపల్లి గ్రామంలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించిన పోలీసులు.!!







**పెద్దవడుగూరు క్రైమ్ కౌంటర్ న్యూస్ డిసెంబర్ 26 రిపోర్టర్ సి. రాము :**అనంతపురం జిల్లా పి. జగదీష్ ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పెద్ద వడుగురు పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడి మాకుల పల్లి సమస్యాత్మక గ్రామంలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తులతో మమేకమైన పోలీసులు ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అంశాలపై చర్చిస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండాలన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా సమస్యలు లేదా అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. శాంతియుత వాతావరణం కొనసాగించడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని పెద్ద వడుగురు పోలీసులు తెలియజేశారు.

# కోళ్లూరు ప్రసన్న ఆంజనేయ దేవస్థానము పునర్నిర్మాణమునకు విరాళాలు



**బెల్లంకొండ)( క్రైమ్ కౌంటర్)( నాయక్)** అందే సత్యనారాయణ ఉయ్యందన గ్రామస్తులుఒక లక్ష ఐదు వేల16 రూపాయలు శ్రీ ఆకుల గోపీనాథ్ రాజుపాలెం వాస్తవ్యులు 50వేల 136 రూపాయలు శ్రీమతి తాడిబోయిన పద్మావతి గుంటూరు వాస్తవ్యులు 50వేల 146 రూపాయలు శ్రీ నర్రా చంద్రమౌళి తాటికొండ వాస్తవ్యులు 5016 రూపాయలు మరియునాగిరెడ్డి పాలెం వాస్తవ్యులు సింగారెడ్డి రామిరెడ్డి 20016 రూపాయలు విరాళములు దేవాలయ నిర్మాణమునకు దేవస్థానం చైర్మన్ ఆస్తుల జగన్ స్వామివారి దేవస్థానంలో అందించడం జరిగింది . ఈ సందర్భంగా దేవస్థానము కార్యనిర్వాహణాధికారి సనిమెళ్ళ కోటిరెడ్డి రసీదులు పాస్ చేసి ఉన్నారు ఈ కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు వెంకట నరసింహాచార్యులు ప్రధాన అర్చకులు అనంత ఆచార్యులు జూనియర్ అసిస్టెంట్డిజాలయ్య మొదలగు వారు పాల్గొన్నారు

# నాయకులు ఎప్పుడు కొమ్మాలపాటి వెంటే





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** పదవులు పోయిన పల్నాడు జిల్లా ప్రజలలో , నాయకుల్లో కొమ్మాలపాటి స్థానం ఎప్పటికీ పదిలం . పోయింది పదవులు మాత్రమే ప్రజల గుండెల్లో కొమ్మాలపాటి స్థానం కాదు . గురువారం కొమ్మాలపాటి శ్రీధర్ కార్యాలయంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు . కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడతూ...ఎల్లలులేని సంతోషాలను బహూకరించే ఉత్సవం క్రిస్మస్. ఏసుక్రీస్తు పుట్టిన పవిత్రమైన రోజు.అందరిపట్ల కృతజ్ఞత, ప్రేమను కలిగి ఉండటం, ప్రజలతో మీ సంతోషాలను పంచుకోవడమే క్రిస్మస్. లోక రక్షకుడు, కరుణామయుడు అయిన క్రీస్తు బోధనలు ప్రతిఒక్కరికి మార్గదర్శకం.అందరూ సుఖ, సంతోషాలతో ఉండాలన్నదే ఏసుక్రీస్తు బోధనల సారాంశం. ప్రేమ, శాంతి ద్వారా ఏదైనా సాధించవచ్చని ఆచరించి ఏసుక్రీస్తు బోధనలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి అని తెలిపారు.

# సాయిబాబా పల్లకి ఊరేగింపు.!!




**పెద్దవడుగూరు క్రైమ్ కౌంటర్ న్యూస్ డిసెంబర్ 26 రిపోర్టర్ సి.రాము** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు గ్రామంలో రోడ్డు మార్గంలో కొలువైన షిర్డీ సాయిబాబా ఆలయ ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో గురువారం సాయిబాబా ఊరేగింపు కనుల పండువ గా సాగింది. ఊరేగింపు లో భాగంగా పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయం నుంచి ప్రత్యేకంగా అలంకరించిన రథంలో %శ్రీ%సాయిబాబా విగ్రహాన్ని పల్లకి సేవ పురవీధుల గుండా ఊరేగించారు. సాయి భక్తులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో సాయిబాబా భజన కీర్తనలు ఆలపించారు. ఆలయంలో మూలవిరాట్‌కు పుష్పాభిషేకం చేయడంతో పాటు సాయి సత్యవ్రతాలు నిర్వహించారు.

# తిరుమలలో భక్తుల రద్దీ..



**క్రైమ్ కౌంటర్ న్యూస్, డిసెంబర్ 25** : తిరుమల శ్రీవారి దర్శనం కోసం భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. విద్యాసంస్థలకు సెలవులు కావడంతో గురువారం భక్తుల సంఖ్య ఒక్కసారిగా పెరిగింది. దీంతో శ్రీవారి దర్శనానికి సుమారు 30 గంటల సమయం పడుతోందని టీటీడీ అధికారులు తెలిపారు. క్యూలైన్‌లోకి భక్తుల అనుమతిని నిలిపివేశారు. శుక్రవారం ఉదయం 6 గంటలకు తిరిగి అనుమతించనున్నట్లు పేర్కొన్నారు. అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద వాహనాలు గంటల తరబడి నిలిచిపోయాయి. సర్వదర్శనం టోకెన్ల కోసం భక్తులు పడిగాపులు కాస్తున్నారు.

# మెప్మాలో 15 మంది సస్పెండ్ కానున్నారా?

**ఒంగోలు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) లో భారీ ఎత్తున నిధులు గోల్మాల్ అయ్యాయంటూ ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో కలెక్టర్ రాజాబాబు, జెసి గోపాలకృష్ణ చైర్మన్ గా జడ్పీ సీఈవో చిరంజీవి, డి ఆర్ డిఎ పిడి నారాయణ లు విచారణ చేపట్టారు. విచారణ నివేదికను కలెక్టర్ కు నివేదికను అందించారు. ఈ క్రమంలో కలెక్టర్ ఆ నివేదికను ఎండికి అందజేశారు. ఈ క్రమంలోనే జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీహరి ని విధుల నుంచి తొలగించారు. బాపట్ల పిడి ఆనంద సత్యపాల్ కు ఇంచార్జ్ బాధ్యతలు అప్పజెప్పారు. అయితే మెప్మా లో పనిచేస్తున్న కొంతమంది బోగస్ గ్రూపులు భారీ ఎత్తున చేశారని నిధులు గోల్మాల్ అయ్యాయంటూ మీడియా కథనాలు వచ్చిన నేపథ్యంలో మెప్మాలో మరో 15 మందిని సస్పెండ్ చేయడానికి జాబితాను సిద్ధం చేసినట్లు సమాచారం. ఇంతకీ ఆ 15 మంది ఎవరు అనేదానిపై పట్టణంలో ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఆ 15 మంది లిస్ట్ రేపో, మాపో వెలుబడుతుందని చర్చ జోరుగా ప్రజల్లో జరుగుతుంది.




## ఐఎన్ఈసి చర్చి లో ఘనంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు.!!



పెద్దవడుగూరు, క్రైమ్ కౌంటర్ న్యూస్ డిసెంబర్ 26 రిపోర్టర్ సి. రాము : క్రిస్మస్ సందడి భక్తి శ్రద్ధ లతో క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎప్పటిలాగానే ఈ ఏడాది కూడా క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభించారు. చర్చిలో క్రిస్మస్ ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో మొదలయ్యాయి. ఏసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని చర్చి పరిసర ప్రాంతమంతా పండుగ వాతావరణంతో కళ కళ లాడింది. క్రిస్మస్ వేడుకల ప్రారంభ సూచకంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి చుట్టూ శిలువ ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. శిలువను ముందు ఉంచి క్రైస్తవులు ప్రార్థనా గీతాలు ఆలపిస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. చర్చి ప్రాంగణాలు ఆధ్యాత్మిక సందేశాలతో మార్మోగాయి. శాంతి, ప్రేమ, సోదరభావం అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా ఈ కార్యక్రమం సాగింది.

## పెద్దపప్పూరు నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్ రెడ్డి.!!



పెద్దవడుగూరు క్రైమ్ కౌంటర్ న్యూస్ డిసెంబర్ 26 రిపోర్టర్ సి. రాము : అనంతపురం జిల్లా పెద్దవడుగూరు ట్రైనీ పిఎస్సై గా చంద్రశేఖర్ రెడ్డి గత ఐదు నెలలుగా విధులు నిర్వహిస్తున్నారు. పెద్ద పప్పూరు పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్‌గా చంద్ర శేఖర్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్ఐ గా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా స్టేషన్ సిబ్బంది, పలువురు ప్రముఖులు చంద్ర శేఖర్ రెడ్డి కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ మాట్లాడుతూ ... ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, శాంతి భద్రతలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని, అందుకు సహకరించాలని ప్రజలను కోరారు. అలాగే అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.



## గ్రామీణ రోడ్లకు మహర్దశ



క్రైమ్ కౌంటర్ న్యూస్, మహానంది, డిసెంబరు 25 : కూటమి ప్రభుత్వంలోనే రోడ్లకు మహర్దశ వచ్చిందని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. మండలంలోని మసీదుపురం హైవే నుంచి గ్రామం 2 కిలో మీటర్ల వరకు నాబార్డు నిధులు రూ. 90 లక్షలతో నిర్మించిన బీటీ రోడ్డును గురువారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు ఎన్నో కష్టాలు పడ్డారని, అయితే ప్రభుత్వం సమస్యలను పరిష్కరిస్తూ వస్తోందని అన్నారు. ఓ వైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజలకు రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కేసీ కెనాల్ ప్రాజెక్ట్ చైర్మన్ బన్నూరి రామలింగారెడ్డి, పీఆర్ డీఈఈ మురహరిరావు, టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి చంద్రమౌలీశ్వరరెడ్డి, నాయకులు శ్రీనివాసరెడ్డి, మహేశ్వర రెడ్డి, క్రాంతికుమార్ యాదవ్, ఉమాదేవి పాల్గొన్నారు.

## కూటమి నాయకుల వేధింపులు దుర్మార్గం నంబూరు శంకరరావు





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ : గోపి కుటుంబానికి పార్టీ తరుపున అన్ని విధాలా అండగా ఉంటాం మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు ఇటీవలే ఆత్మహత్య చేసుకున్న మేకల చిన్న గోపి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కూటమి నాయకుల వేధింపులు తాళలేక ఇటీవలే ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన అమరావతి మండలం నరుకుళ్లపాడు గ్రామానికి చెందిన వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మేకల చిన్న గోపి కుటుంబ సభ్యులను గురువారం వారి ఇంటికి వెళ్లి పెదకూరపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ మేకల గోపి మృతి చాలా బాధాకరం, గోపి కుటుంబానికి నంబూరు శంకరరావు ఆర్థిక సహాయం అందించారు పిల్లల చదువుకు మరియు పార్టీ తరుపున అన్నివిధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటి నుండి వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల పై కూటమి నాయకులు వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. గ్రామాల్లో వైసీపీ కార్యకర్తలు, నాయకులు ఉండకుండా వేధింపులతో గ్రామం నుండి వెళ్లగొడుతున్నారని అన్నారు. రాజకీయం అంటే ప్రజలకు దగ్గర అవ్వాలి కానీ ప్రజలపై కక్ష సాధింపు చర్యలు చేపట్టకూడదు అని తెలిపారు. ఇప్పటికి అయిన పద్ధతి మార్చుకొని ప్రజా పాలన కొనసాగించాలని, నియోజకవర్గం అభివృద్ధి చేయాలనీ సూచించారు. వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు దైర్యం గా ఉండాలని, ఎటువంటి ఆగాయిత్యాలకు పాల్పడవద్దని, మళ్ళీ మన ప్రభుత్వం అధికారం లోకి వచ్చి మనకు మంచి రోజులు వస్తాయని అన్నారు.






నరసరావుపేట శ్రీ కోడెల శివప్రసాద్ గారి క్రీడా ప్రాంగణము. నందు. జరిగే అఖిలభారత ఒంగోలు జాతి ఎడ్ల పందాలను ప్రారంభించి. బహుమతుల ప్రధానోత్సవం చేసిన. సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు. శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారుమరియు నరసరావుపేట శాసన సభ్యులు శ్రీ చదలవాడ అరవింద్ బాబు గారు ఈ కార్యక్రమం లో వివిధ హెూదాల్లో వున్న కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## క్రిస్మస్ సందర్భంగా క్రోసురు చర్చి లో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న శ్రీ నంబూరి శంకరరావు

డిసెంబర్ 25 (క్రైమ్ కౌంటర్ న్యూస్): యేసుక్రీస్తు జన్మించిన ఈ పవిత్ర పరవ దినం క్రోసూరు ఇమ్మానియేలు లూథరన్ శతవార్షిక దేవాలయంలో పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే నంబూరి శంకరరావు గారు పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసు క్రీస్తు చూపిన మార్గాలైన సాటి మనుషుల పట్ల ప్రేమ.నైస్సహాయుల పట్ల కరుణ.ఆకాశమంతటి సహనం. అవధులులేని త్యాగం శాంతియుత జీవనం. శత్రువులు పట్ల సైతం క్షమాగుణం. ఇవన్నీ యేసు క్రీస్తు మహెూన్నత ఇచ్చిన సందేశాలు. యేసు క్రీస్తు చూపిన మార్గములో మనందరం నడచి కుల మత వర్ణ విభేదాలు లేకుండా జీవించాలని మీ అందరికి మంచి జరగాలని కోరుచున్నానని అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు నంబూరి శంకరరావు గారు తెలియజేసినారు. ఈ కార్యక్రమం లో రెవరెండ్ %వీ% సుందరరావు.డెలికేట్ విజయ్ మనోహర్. క్రోసురు వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ వైఎస్ చైర్మన్ గార్లపాటి దాసు సంగ పెద్ద చిలక మనోహర్ నంబూరి బాబురావు గారు మండల పార్టీ అధ్యక్షుడు వెలది అప్పారావు గారు %ఎ% అక్బర్ ఖాదర్ గారు చిలక చిన్న గారు చిలక విజయ్ గారు దుగ్గి ఏడుకొండలు గారు చిలక దేవరత్నం గారు పందిటి వీరయ్య గారు జడ ప్రసాద్ గారు పందిటి వీరయ్య గారు అప్పి రెడ్డి గారు మొదలగువారు పాల్గొన్నారు



## ఘనంగా మాగులూరి ఫౌండేషన్ నిర్వాహకులు కిరణ్ జన్మదిన వేడుకలు



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : హుస్సేన్ నగరం గ్రామానికి చెందిన మాగులూరి ఫౌండేషన్ నిర్వాహకులు కుంచనపల్లి కిరణ్ జన్మదిన వేడుకలు గురువారం రాత్రి పెదకూరపాడు పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ లో మాగులూరి ఫౌండేషన్, పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ, యువగళం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు... ఈ సందర్భంగా అభిమానుల సమక్షంలో కిరణ్ కేకును కోసి తన 40వ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు... మాగులూరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాగులూరి భాను ప్రకాష్ కు చేదోడు వాదోడుగా నిలుస్తూ కరోనా కష్ట కాలంలో సైతం విరివిగా సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న కిరణ్ ను ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ఎటుకూరి బ్రహ్మయ్య అభినందించారు... భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో మాగులూరి ఫౌండేషన్ నిర్వాహకులు మాగులూరి కృష్ణారావు, మాజీ ఎంపీపీలు బెల్లంకొండ రామ్ గోపాల్ రావు, పల్నాడు జిల్లా రైతు నాయకులు భాష్యం ఆంజనేయులు, నేతలు మద్దినేని సత్యం, దిలీపు, కొండవీటి ప్రసాద్, మలాట్ రఫీ, నరసరావుపేట పార్లమెంటు ఉపాధ్యక్షురాలు ముంతాజ్, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు సరిపూడి కృష్ణకుమారి, యువగలం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని పాల్గొని కిరణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు...

Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at D.No: 465, Le Out No 2, Dodleru road, YSR Jagananna Colony, Krosuru, Guntur, Andhra Pradesh - 522410. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com